**అక్రమ లేఔట్ల/ప్లాట్ల క్రమబద్ధీకరణకు(ఎల్.ఆర్.ఎస్) నిబంధనలు-2020 పై సూచనలు**

1. యజమానులు/సంస్థలు/కంపనీలు అభివృద్ధి చేసిన అక్రమ(అనుమతి లేని) లే ఔట్ల/ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం **జి.ఓ.ఎం.ఎస్.నెం.10, తేదీ 08.01.2020** ప్రకారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.
2. ఈ క్రమబద్ధీకరణ తేది.31.08.2019 కి ముందు రిజిస్టర్ అయిన ప్లాట్లకు మాత్రమే వర్తిస్తుంది.
3. **లే ఔట్ నమూనాలకు సూత్రప్రాయ ఆమోదం ఇచ్చు అధికారం వి.ఎం.ఆర్.డి.ఏ మెట్రో పోలిటస్ కమిషనర్ కు కలదు**. వి.ఎం.ఆర్.డి.ఏ పరిధి లోనున్న విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, నెల్లిమెర్ల నగర పంచాయతీ మరియు యలమంచిలి మున్సిపల్ కమిషనర్లకు ఇండివిడ్యువల్ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేయు అధికారం (శాంక్షనింగ్ అథారిటి) వున్నప్పటికి, సమర్ధ అధికారి (కాంపిటెంట్ అథారిటి) అయిన వి.ఎం.ఆర్.డి.ఏ నుండి లే ఔట్ అనుమతి పొందవలెను. వి.ఎం.ఆర్.డి.ఏ పరిధి లో నున్న గ్రామ పంచాయతీల్లో వేసిన అక్రమ లే ఔట్లు/ప్లాట్లకు కూడా క్రమబద్ధీకరించే అధికారం వి.ఎం.ఆర్.డి.ఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కు కలదు.
4. జీవీఎంసీ పరిధి లోనున్న అక్రమ లే ఔట్లు, ప్లాట్లకు సంబంధించి జీవీఎంసీ కమిషనర్ కు క్రమబద్ధీకరించు అధికారం కలదు.
5. అక్రమ లే ఔట్ల క్రమ బద్ధీకరణకు క్రమబద్ధీకరణ ఉత్తర్వులు వెలువడిన తేదీ నుండి 90 **రోజుల లోపు దరఖాస్తుదారు కనీసం 50 శాతం పీనలైజేషన్ ఛార్జీలు చెల్లించి దరఖాస్తును ఆన్లైన్** lrsdtcp.ap.gov.in ద్వారా సమర్పించాలి.

6. దరఖాస్తుదారు దరఖాస్తుతో పాటు site plan, topo plan, detailed layout plan, registered sale dead self attested copy, latest EC, land conversion certificate, indemnity bond, road widening undertaking తదితర కాపీలతో అప్లోడ్ చేయవలెను.

7. టైటిల్ డీడ్ లేని స్థలాలు, ప్రభుత్వ ఆక్రమిత భూములు , మాస్టర్ ప్లాన్ రోడ్ అలైన్మెంట్ కు నష్టం కలిగించే ప్లాట్లు, భూసేకరణ క్రింద కవర్ అయిన భూములు, వాటర్ బాడీస్ క్రిందకు వచ్చిన భూములు, కోర్ట్ లిటిగేషన్లు ఉన్న భూములు , టవర్ లైన్స్ /ఆయిల్/గ్యాస్ పైప్ లైన్లు వద్దనున్న భూములు క్రమబద్ధీకరణకు అనర్హమైనవి.

8. క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకొన్న స్థలానికి సబ్ రిజిస్ట్రార్ నిర్ణయించిన ధరను బట్టి దరఖాస్తుదారు **పీనలైజషన్ ఛార్జీలు, ఓపెన్ స్పేస్ ఛార్జీలు, కన్వర్షన్ ఛార్జీలు** చెల్లించవలసియున్నది.

9. **ప్లాట్ యజమానులకు ప్రభుత్వం కొన్ని ఉపశమనాలను ప్రకటించిది**. ప్రస్తుతం 14 శాతం ఉన్న ఓపెన్ స్పేస్ చార్జీలను 7 శాతానికి తగ్గించింది . అంతే కాకుండా పీనలైజేషన్ చార్జీలను 45 రోజుల్లోపల చెల్లించిన వారికి 10 శాతం, 90 రోజుల్లోపల చెల్లించిన వారికి 5 శాతం రాయితిని కల్పించడం జరిగింది.

10. క్రమబద్ధీకరణకు తిరష్కరించిన దరఖాస్తులకు చెల్లించిన మొత్తం నుండి రూ.10,000/-ప్రొసెసింగ్ చార్జీలు గా మినహాహించి, మిగులు మొత్తం తిరిగి ఇవ్వబడును.

మెట్రోపాలిటన్ కమిషనర్,

వి.ఎం.ఆర్.డి.ఏ